


# స్వార్థం

భమిడి శకుంతల

**రైల్వే** డివిజనల్ ఆఫీసులో పెర్సనల్ బ్రాంచి అది.

ఎన్నో సెక్షన్లు...సెక్షను కో హెడ్ క్లార్కు, బ్రాంచి కంతటికీ ఒక సూపర్నెంటు.

అది పాస్ సెక్షను. అక్కడ రైల్వే ఉద్యోగులకు పాసులు, టిక్కెట్లులో మూడో వంతు ధరకు లభించే పి. టి. ఓ.లు ఇచ్చే పని చూస్తారు.

ఆ సెక్షను హెడ్ క్లార్కు భీష్మచారి, ఆఫీసరు ధర్మరాజు. ఆ సెక్షనుకు అయిదుగురు గుమాస్తాలు కావలసి ఉన్నా, పని చేసేందుకు కేవలం ముగ్గుర్నే పోస్టు చేశారు.

కృపలానీ తన పని చేసి పూరుకొంటే, జిలానీ శ్రీకాకుళ్లారాయుడులా అస్తమానం ఆఫీసుకు ఎగనామం పెట్టడంలో దిట్ట. ఇక మూడో వ్యక్తి రాజ్యలక్ష్మి సిన్సియర్‌గా తన పనితోపాటు సెక్షనులో ఏ పని చేయమన్నా "నో" అనకుండా చేస్తూంటూంది. అందుకే భీష్మచారికి ఆమె మీద అభిమానం, గౌరవంకూడా. ఆమె అవివాహిత.

భీష్మచారి ఆఫీసుకు వచ్చినట్లు గుర్తుగా కుర్చీకి ఉత్తరీయం తగిలించడం అలవాటు.

పోస్టింగు క్లార్కు రామ్మూర్తి ఆ సెక్షనుకు సర్వీస్ కమీషను కేండిడేటుని పోస్టు చేస్తున్నట్లు నెల క్రితం చెప్పాడు.

భీష్మచారి ఆ గుమాస్తా కోసం రోజూ ఎదురు చూస్తూనే ఉన్నాడు. సెక్షనులో ఉన్న ఆ రెండు ఖాళీ సీట్ల పనిని కొత్తగా వచ్చే అతనికి ఇచ్చి చేయించాలని అనుకొంటున్నాడు.


• • • •

ఆ రోజు భీష్మచారి, ధర్మరాజు ఇద్దరూ సెలవు పెట్టారు.

వాళ్ళిద్దరూ సెలవని ముందరే తెలుసు కాబట్టి కృపలానీ, జిలానీ ఇంటినుంచి కాజువల్ లీవు పంపారు.

రాజ్యలక్ష్మి పదిన్నర అయినా ఎందుకో రాలేదు. పావు గంటనుంచి ఎవరైనా వస్తారేమోనని ఎదురు చూస్తున్నాడు, కొత్త క్లార్కు దేవదాసు.

రాజ్యలక్ష్మి అప్పుడే వచ్చింది. కొత్తగా వచ్చిన క్లార్క్ దేవదాసుని పరిశీలనగా చూసి "ఎవరు కావాలి?" అని అడిగింది.




అతను పోస్టింగు ఆర్డరు ఆమె చేతికి అందిం చాడు.

'అయితే ఇతనే నన్ను మాట సర్వీస్ కమిషను కేండిడేట్. సమయానికి భీష్మచారి కూడా లేడే? ఏం చేయాలి?' అనుకొం దామె.

అయ్యరు రెండు కాఫీలు పెట్టి వెళ్ళిపోయాడు.

"కాఫీ తీసుకోండి" అంది రాజ్యలక్ష్మి.

"నో...థాంక్స్...నేను ఇప్పుడే భోజనం చేసి వస్తున్నాను" అన్నాడు దేవదాసు.

"ఆఫీసుకు వచ్చేప్పుడు అందరూ భోజనం చేసే వస్తారు. కాఫీకేముంది, తీసుకోండి..." నవ్వుతూ అంది.

అతను కాఫీ తాగుతూ కిటికీలోంచి ప్రకృతి సౌందర్యం చూస్తున్నాడు...రాజ్యలక్ష్మి ఆ రోజు చేయవలసిన పనిలో నిమగ్నమై ఉంది.

పది నిమిషాల్లో సెక్షనులో జరిగే పని వివరాలను గురించి అతనికి వివరించింది ఆమె.

తాము పెట్టుకొన్న పాసులు, పి. టి. ఓ.ల గురించి స్టాఫు ఎక్కువగా వారిని విసిగిస్తారు. మధ్యలో ఆఫీసర్ల, వెల్ ఫేర్ ఇనస్పెక్టర్ల నుంచి మరికొన్ని అల్మిగేషన్లు— సాయంత్రం అయి దయినా ఒకే రష్‌గా ఉంటుంది.

మిగతా సెక్షన్లలోని ఉద్యోగులు ఇళ్ళకు వెడు తుంటే, తాము పాసులు, పి. టి. ఓ. లు చింపి అందరికీ ఇచ్చి, ఎక్‌నాలెడ్జ్‌మెంటు తీసుకోవడం—ఇదీ రోజూ జరిగే పని.

రాజ్యలక్ష్మికి ఇరవై రెండేళ్ళు. తెల్లగా, పొడుగ్గా, నాజూగ్గా ఉంటుంది. అందరూ మంచివాళ్ళే అని నమ్మే పాతకాలపు మనిషి. ఆమెతో మాట్లాడాలని, ఆమె గుండెలోకి చూసి ఆనందంతో పరవళ్ళు తొక్కే మనసువారు ఏదో విధంగా తృప్తి పడాలని, అవసరం లేకపోయినా పాసులు, పి. టి. ఓ.లు అడిగే మరి కొందరూ—రాజ్యలక్ష్మికి ఇటువంటి విష యాలు కొత్తేమీ కాదు.

దేవదాసు డైరీ డ్రాయరుమీద పెట్టి బాత్ రూమ్‌కు వెళ్ళాడు. అనుకోకుండా రాజ్యలక్ష్మి హఠాత్తుగా లేచి డైరీ చూసింది. బి. దేవదాసు, ఎమ్. ఎ. అని ఉంది.

'ఎమ్. ఎ. చదివి గుమాస్తా ఉద్యోగం కోసం వచ్చాడా?'

● ● ● ●

మరునాడు భీష్మచారి దేవదాసుకు పని టూకీగా చెప్పాడు. కృపలానీ, జిలానీలకు పరిచయం చేశాడు.

రాజ్యలక్ష్మి అతనికి చేదోడు వాదోడుగాఉంటూంది.

వారం రోజుల తరవాత కాస్త చనువు ఏర్పడింది.

"మీరు ఎక్కడ ఉంటారు? అడిగింది రాజ్య లక్ష్మి.

"సత్యనారాయణపురం నీళ్ళ టాంకు సందులో

"మరి మీరో?' అడిగాడు దేవదాసు.

"పూర్ణానందంపేటపోస్టాఫీసుపక్కన."చెప్పింది.

"మీవారేంచేస్తుంటారు?" అడిగాడు దేవదాసు.

సమాధానంగా ఆమె నవ్వింది. అతను అర్థం చేసుకున్నాడు.

"మీ శ్రీమతి?"

"నే నెక్కడున్నానో తెలుసుకునేందుకు బహుశా తపస్సు చేస్తూ ఉంటుంది." హాస్యంగా జవాబు చెప్పాడు.

దాదాపు పది నిమిషాలు ఒకరి గురించి ఒకరు తెలుసుకున్నారు.

ఆరోజు దేవదాసు లంచ్‌లో కాంటీనుకు వెళ్ళలేదు.

"లంచ్‌కు వెళ్ళరా?" అని అడిగింది రాజ్యలక్ష్మి.

"ఆకలి వేయటం లేదు" అన్నాడు.

రోజులు దొర్లిపోతున్నాయి.

"మీరు కళ్ళజోడు తీసేస్తే ఇంకా అందంగా ఉంటారు" అన్నాడు మాటల మధ్యలో దేవదాసు.

"నిజమేననుకోండి. అది లేకపోతే మీరు మీరులా కనబడరు" అంది రాజ్యలక్ష్మి.

"దేవదాసూ! ఆఅమ్మాయి మీద నీకుఅభిమానం ఉంటే ఇలా అందరూ ఉన్నప్పుడు మాట్లాడకు. బాగుండదు." భీష్మచారి మందలిస్తున్నట్లుగానే చెప్పాడు.

తను కూర్చుని రామకోటి వ్రాస్తున్నా, భీష్మచారి మిగిలిన వారితో పాటుగా దేవదాసు, రాజ్యలక్ష్మిల సంభాషణలు ఆసక్తిగా వినేవాడు. జిలానీ వారిని గురించి పట్టించుకోకపోయినా, కృపలానీ మాత్రం లోపల ఉడుక్కు పోయేవాడు.

మర్నాడు "హెడ్‌క్లార్కు మాటల అర్థం మీరు గ్రహించారా?" అని దేవదాసు అడిగాడు.

"ఆయన ముసలాయన. ఆ మాట లేవీపట్టించు కోకండి." తేలిగ్గా తీసి పారేసినట్లు జవాబిచ్చింది రాజ్యలక్ష్మి.

● ●

నాలుగు నెలల కాలంలో దేవదాసు, రాజ్యలక్ష్మి బాగా సన్నిహితు లయ్యారు. ఆ బ్రాంచిలో ఉద్యోగులే కాకుండా, మొత్తం స్టాఫ్ వారి స్నేహం గురించి రకరకాలుగా చెప్పుకోసాగారు.

ఆ రోజు దేవదాసు ఆమెకు ఒక ఉత్తరం వ్రాసి పాస్‌బుక్‌లోపెట్టి బయటికి వదనున్నట్లు వెళ్ళాడు.

'ఏదో పాసు వ్రాయమన్నాడేమో!' అనుకుని ఆమె పాస్‌బుక్ తెరిచింది. అందులో ఉత్తరం చూసి నిశ్చేష్టురాలయింది. కాస్సేపు తటపటాయించింది. లెటర్ జాకెట్‌లో పెట్టుకుని బాత్‌రూము వైపు నడిచింది.

ఎక్కడ చూస్తారోనని సెక్షన్లో కృపలానీ, జిలానీ, భీష్మచారిలకి భయపడింది.

"డియర్ రాజ్యలక్ష్మి—

మీరు మరోలా భావించకపోతేనే ఈ ఉత్తరం చదవండి.

ఎన్నాళ్ళనుంచో మీతో స్వేచ్ఛగా ఒక విషయం చెప్పాలనుకోవడమే కాని చెప్పే ధైర్యంలేకపోయింది.

ఆడవాళ్ళకు ఎడమ వైపున పుట్టు మచ్చ ఉంటే ఎంతోఅదృష్టం అంటారు. మీకుసరిగ్గా ఎడమ... పై భాగంలో ఉన్నట్టుగా ఒకసారి చూడగలిగాను.

మీరుకూడా నాకు ఉత్తరం వ్రాస్తారు కదూ!

— దేవదాసు."

ఇలా సాగింది ఆ ఉత్తరం.

రాజ్యలక్ష్మి ఉత్తరం చదివి ఏదో సంతృప్తిగా నవ్వుకుంది. కారణం—నిజానికి అతని కంటే తనే ముందర ఇలాంటిదేదో లేఖ వ్రాయాలనుకుంది. ధైర్యం చేయలేకపోయిం దామె.

'ఇంతకీ ఏమని జవాబు రాయాలి అతనికి?'

ఆలోచనలతోనే వారం రోజులు గడిచిపోయాయి.

● ● ●

ఆ రోజు సెక్షన్‌లో పని ఒత్తిడి ఎక్కువగా ఉంది. హెడ్‌క్లార్కు భీష్మచారి, కృపలానీ, జిలానీ— ఎవరూ రాలేదు. రాజలక్ష్మి, దేవదాసు ఎంతో సంతోషించారు. తమ ఆనందాన్ని ఏకాంతంలో పంచుకునేందుకు వీలవుతుందనుకున్నారు. కాని పాసులు, పి.టి. ఓ లకు దాదాపు ఎనభై అప్లికేషన్ల దాకా వచ్చాయి. సెలవులకు వూరెళ్ళేవారు, పండగలకు ఇంటికి వచ్చే ఉద్యోగుల కొడుకులు, కూతుళ్ళ కిచ్చే పాసులు వగైరా. కనీసం అయిదు నిమిషాలైనా రాజ్యలక్ష్మితో ఏకాంతంగా మాట్లాడేందుకు వీలు లేకపోయింది.

వారి పరిచయం ప్రేమగా మారి ఆరు నెలలు గడిచింది.

● ● ● ●

"ఈ రోజు నా బర్త్‌డే! సాయంత్రం మా ఇంటికి రావాలి. కాని ఈ విషయం భీష్మచారికి తెలియ కూడదు" అని సాయంత్రం నాలుగు గంటలకి చెప్పింది రాజ్యలక్ష్మి.

ఉదయం నుంచీ ఆమెలో ఏదో విశేషం ఉందని

గమనించాడు దేవదాసు, కాని "ఏమిటి విశేషం" అని అడగలేక పోయాడు పని ఒత్తిడిలో.

అయిదు గంటలకు ఇంటి కెళ్ళే ముందు "తప్పకుండా వస్తారు కదూ! మీ కోసం ఎదురు చూస్తుంటాను" అని మరోసారి చెప్పింది.

'ఒట్టిచేతులతో వెళ్ళకూడదు. రాజ్యలక్ష్మిని తను ప్రేమిస్తున్నాడు. ఏమివ్వాలో?' ఆలోచించాడు దేవదాసు.

దాదాపు గంటసేపు ఆలోచించాడు. ఏ బహుమతి అయినా ఇవ్వాలి ఆమెతో పాటు తల్లికూడా ఉంది. తను ఇచ్చే బహుమతి ఆవిడకు తెలిస్తే ఏమనుకుంటుందో?—అలా ఆలోచిస్తూనే బయలు దేరాడు.

బాగా చీకటి పడింది. ఏడున్నర ప్రాంతంలో రాజ్యలక్ష్మి ఇంటికి బయలు దేరాడు.

దేవదాసు పోస్టాఫీసు దగ్గర నిలబడ్డాడు. అక్కడ గుమ్మంలో వో ఏభై ఏళ్ళావిడ నిలబడి ఉంది. అడిగితే సరి అనుకున్నాడు.

"ఇక్కడ రాజ్యలక్ష్మిగారని ... రైల్వేలో పని చేసే ఆమె ఇల్లు ఎక్కడో తెలుపాండీ?" బెరుకుగానే అడిగాడు దేవదాసు.

ఆవిడ అతనివైపు నిశితంగా చూసింది.

"ఇదే" అంటూ లోపలికి దారితీసింది. దేవదాసు ఆవిడ వెనకే నడిచాడు.

ఆ ఇంట్లో ఏడు వాటాలున్నాయి. ఆరు వాటాలను దాటాకే రాజ్యలక్ష్మి వాటా వచ్చింది.

"లక్ష్మీ! ఎవరో వచ్చారు—చూడు." ఆవిడ చెప్పి వెళ్ళిపోయింది — ఏదో పని ఉన్నట్టు.

"ఇప్పుడు తీరిక దొరికిందన్న మాట! ఇంత వరకూ ఇంట్లో కూర్చుని ఏం చేస్తున్నారు? అమ్మ కొంగు వదిలి రా బుద్ధి కాలేదా? ఇక్కడ మీ కోసం వో ప్రాణి ఎదురుచూస్తూ ఉంటుందని మరిచి పోయారా? ఇప్పుడే ఈ కాసెట్‌లో పాట ఆపేశాను, విసుగేసి ..." తన కోపాన్ని ప్రదర్శించింది రాజ్యలక్ష్మి.

"ఏం పాట?" అడిగాడు దేవదాసు.

ఆమె పాట 'ఆన్' చేసింది.

"తలుపులన్నీ నీకై తెరిచి ఉంచినాను ... తలపులెన్నో మదిలో దాచి ఉంచినాను..."

పాట పూర్తవగానే రాజ్యలక్ష్మి కాసెట్ ఆఫ్ చేసింది.

'తనేమీ బహుమతి తేలేదు. ఏమీ ఇవ్వకపోతే పాపం, ఏమనుకుంటుందో?' తనలో తాను మరోసారి అనుకున్నాడు.

అంతలో అతని దృష్టి ఎదురుగా ఉన్న కాలెండరుపై నిలిచింది.

వో బిస్కెట్ కంపెనీ వారి కాలెండరు అది. ఒక స్త్రీ అర్ధ నగ్నంగా నదిలో స్నానం చేసి, ఒడ్డున నిలబడి పమిటను పిండుతూ ముందుకు వంగిన దృశ్యమది. చీర తడవటంతో ఒంపు సొంపులు శరీరాన్ని బహిర్గతం చేస్తున్నాయి.

మనసులో ఏవేవో మధుర భావనలు...

"ఏమి టంత ఇదిగా చూస్తున్నారు?"

"ఈ సృష్టిలో దేవుడు ఆడదాన్ని ఎంత అందంగా పుట్టించాడా అని!"

రాజ్యలక్ష్మి మాటలు వెదుక్కో సాగింది.

ఒక ప్లేటులో మిక్స్చర్, స్వీటు పెట్టి అందించింది. ఆ సమయంలో కళ్ళలో కళ్ళు పెట్టి తియ్యగా చూడసాగాడు.

"నీకు ఏమీ ఇవ్వలేక పోతున్నందుకు బాధగా ఉంది" అన్నాడు.

మౌనంగా ఆ మాటలకు రాజ్యలక్ష్మి నవ్వి వూరుకుంది.

రాజ్యలక్ష్మి కూల్‌డ్రింక్ తెచ్చింది.

"ఫిఫ్టీ ఫిఫ్టీ" అన్నాడు.

"నాకు ఇష్టం ఉండదు... ప్లీజ, తీసుకోండి."

"నే నిచ్చినా ఇష్టం ఉండదా?"


"అలా అయితే కొద్దిగా ఇవ్వండి..."

గ్లాసులు అందుకోవడంలో రెండు మూడుసార్లు కలిగిన స్పర్శానందం ఉభయులకీ మరపురానిదిగా ఉంది.

మరో పది నిమిషాల తర్వాత దేవదాసు ఇంటికి వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి వారిద్దరికీ నిద్ర పట్టలేదు. ఏవో కలలు ... ఎన్నో ఆలోచనలు ... ఏవో అనుభవాలు కలిగినట్లు!

స్టేట్ బ్యాంక్‌లో చేశారంటే పొదుపు
మీ భావి భాగ్యము అభివృద్ధి చెందు.




ఎన్నో ఇతర ధన-నియోజన మార్గాలను గురించి తెలుసుకోడానికి మా 6000 కంటే ఎక్కువ శాఖలలో మీకు చేరువలోని శాఖకు విచ్చేయండి.

స్టేట్ బ్యాంక్
భద్రత హాయిని గొల్పే అనుభూతి

CHAITRA-SBI-881 TEL

ప్రేమ అంటే ఏమిటి? దానికి అర్థం ఎంత మందికి తెలుసు? నిజంగా ప్రేమకు స్థానం ఉందా?

ప్రేమ ఒక తపస్సు. ఒక కళ. ప్రయత్నించినా ఫలించని యజ్ఞం ... అది యాదృచ్ఛికంగా జరగ వలసిందే?

రాజ్యలక్ష్మి—దేవదాసుల ప్రణయ పర్వం ఏ విధంగా దారి తీస్తుందో? ఆఫీసులో పనిచేసే వారందరి ఆలోచన అదే! ముఖ్యంగా ఉద్యోగినుల అభిప్రాయం వేరు ...

ఇటువంటి సంఘటనలు యూనివర్సిటీలో ఎన్నో చూశా డతను. సినిమాల్లో... కథల్లో... సరేసరి...

ఇప్పుడు తనకే ఎదురైంది. ఎలా ముగుస్తుందో!

దేవదాసు ప్రతి ఆదివారం రాజ్యలక్ష్మి ఇంటికి వెళ్ళడం, రెండు మూడు గంటలసేపు కబుర్లు చెప్పడం, ఆ సమయంలో ఆమె తల్లి నాగరత్నమ్మ వారికి ఏకాంతం కలిగించడం, ఆరు వాటాలవారూ ఆవిడకు కాబోయే అల్లుడు అనడం మూడు నెలలుగా జరుగుతున్న విశేషాలు.

నాగరత్నమ్మకు ఇదంతా ఇష్టంలేదు. అప్పు డప్పుడు 'ఏమే, లక్ష్మీ! నలుగురూ ఏమనుకుంటారు? పెళ్ళికాకుండా అతనితో ఇలా గంటల తరబడి మాట్లా డితే ఎలా? నీ ఉద్దేశం ఏమిటి?' అని అడగాలని అనుకొనేది — కాని అనలేకపోయింది.

దీనికి కారణం—ఆవిడ కేవలం రాజ్యలక్ష్మికి సంరక్షకురాలు కావడమే! ఆమె ఎదురు తిరిగితే... అందుకే ఆమె లోలోపలే కుమిలిపోయేది.

'తప్పదు కళ్ళు మూసుకుని చూడనట్లే ఉండాలి' అనుకుంది.

• • •

వాట్ మిస్టర్ దేవదాస్! ఏమంటోంది రాజ్యలక్ష్మి'' స్నేహితుడు కృష్ణమూర్తి తరుచు అంటుండేవాడు.

''రాజ్యలక్ష్మిని బాగా లోబరుచుకున్నావే!' ఆమెను తమ వలలో చేజిక్కించుకోలేని కొందరు అసూయగా మాట్లాడేవారు.

''దేవదాసుగారూ! మీరు అదృష్టవంతులు. మంచి భాగస్వామినే ఎన్నుకున్నారు.'' ఒకవాడు అప్పారావు సంతోషంతో అన్నాడు.

''దేవదాస్ బెస్టాఫ్ లక్!'' మాటమాటికీ జిలానీ అనే మాట.

''ఏరా, దాసూ! మాటలేనా? మాకేమైనా పప్పు అన్నం ఉందా లేదా?'' భీష్మాచారి పలకరింపు.

దాదాపు అటువంటి మాటలే మరికొందరు స్త్రీలు రాజ్యలక్ష్మిని అనేవారు.

కాని దేవదాసు, రాజ్యలక్ష్మి మౌనంగా వినేవారు

• •

కాలం వారి ప్రమేయం లేకుండా దొర్లిపోతోంది.

వారి ప్రణయపర్వం దేవదాసు ఇంట్లో పరి గమలు పలికింది.

''మంచి ఉద్యోగం కావాలనుకోవాలి కాని, రాజ్య లక్ష్మి కాదు. అందులో ఉద్యోగం చేసే ఆడది నా కోడలు అయ్యేందుకు వీలులేదు'' అన్నారు దేవదాసు తండ్రి సూటిగా ఒక రోజు.

''నా పెళ్ళి మీ రెవరూ చేయనవసరం లేదు. నా భార్యను నేనే చూసుకుంటాను . . . మీ ప్రమే యం అనవసరం...'' విసురుగా అనేసి ఇంట్లోంచి బయటకు వెళ్ళిపోయాడు దేవదాసు.

ఉద్రేకంలో ఏం అన్నా ఏ తండ్రయినా కన్న కొడుకుని ఎలా దూరం చేసుకోగలడు?

• • • •

వివాహం స్టేషను తాలూకు ఔటర్ సిగ్నల్ దగ్గర రాజ్యలక్ష్మి ఎక్కినరైలు నిలిచిపోయింది. సిగ్నలు ఇచ్చేందుకు నాగరత్నమ్మ అభ్యంతరం చెలిబుచ్చింది. ఆవిడ స్టేషను మాస్టరు భగవతి అనుమతి కోసం చూస్తోంది.

భగవతి తన చెల్లెలు రాజ్యలక్ష్మి కోసం స్టేట్ బ్యాంకులో పనిచేసే రామకృష్ణని తీసుకువచ్చింది. మాటలన్నీ నాగరత్నమ్మ సమక్షంలో జరిగిపోయాయి.

తన కూతురికి పెద్ద ఉద్యోగం చేసేవాడు కావాలను కోవటంలో స్వార్థం లేదు. అంతకన్నా ఎక్కువ హోదా వాడినే ప్రయత్నిస్తారు తల్లిదండ్రులు. బ్యాంకు ఉద్యోగి అయితే జీతం ఎక్కువ. బోనస్, ఇంకా మరికొన్ని సౌకర్యాలు ఉంటాయి.

అదే దేవదాసు అయితే — జీతం మాత్రమే! సంవత్సరానికి చిన్న మొత్తం ఇంక్రిమెంటు. సీనియారిటీపై ప్రమోషను! నత్తనడకలాంటి జీవితం సాగుతుంది. చాలీచాలని జీతాలలో పెరిగే సంసారాలు ధరలతో పోటీ పడాలి. ఎలా సాధ్య పడుతుంది?

నాలుగు రోజుల పాటు రాజ్యలక్ష్మి చేత సెలవు పెట్టించి భగవతి భీమవరం పిలిపించి, ఆమెకు 'బ్రెయిన్‌వాష్' చేసి 'సరే అంటే' అనిపించింది.

తనకన్న ఎక్కువ హోదా కలవాడు దొరకలేదనే భగవతి ఇన్నేళ్ళు పెళ్ళి చేసుకోలేదు. ఫలితంగా వయసు మాత్రం నలభై దాటి పోయింది. కూతురు చేసిన ఈ మేలుకు నాగరత్నమ్మ మనసులోనే సంతోషపడింది.

• • • •

ఆ రోజు దేవదాసు పేర ఒక ఇన్‌లాండ్ కవరు వచ్చింది. దస్తూరి పరిచయమైనదిగా లేదు. ఫ్రమ్ అడ్రెసు లేదు. కాని చిరునామా మాత్రం తనదే! కవరు చింపి చదవసాగాడు.

'మిస్టర్ దేవదాస్! నీ ప్రేయసి రాజ్యలక్ష్మి నా మనిషి. మా ఇద్దరి మధ్య చాలా గ్రంథం ఉంది. ముందు ముందు నువ్వే తెలుసుకోగలవు . . . జాగ్రత్త!''

ఉత్తరం చదివాక అతను ఆలోచనలో పడ్డాడు. 'ఎవ రీ ఆకాశరామన్న! వీడికి రాజ్యలక్ష్మికీ సంబంధం ఎంత వరకు నిజం? ఆమెతో ఈ ఉత్తరం గురించి చెప్పాలా వద్దా?' అనుకున్నాడు.

ఎవరి పనులు వారు చేసుకుంటూ మామూలు గానే రోజులు గడుపుతున్నారు.

ఒక వారం నిశ్శబ్దంగా గడిచిపోయింది.

వారం రోజుల తరవాత ఒకనాడు...

ఆ రోజు మళ్ళీ నాలుగు ఆకాశరామన్న ఉత్తరాలు వచ్చాయి . . . అలుక్కుపోయిన అక్షరాలు— ఏవో సంతకాలతో!

ఒక ఉత్తరంలో ఇలా ఉంది:

''రాజ్యలక్ష్మికి, దివాకర్‌కి కొంత ప్రేమాయణం

# యువత

## మీ సాహితీ సంపద

### నిర్వహణ: మంజుశ్రీ

### గత సంచికలో ఇచ్చిన సాహితీ సంపద సమాధానాలు


1. పింగళి సూరన రచించిన కళా పూర్ణోదయం
2. వేదం వెంకటరాయశాస్త్రిగారి ప్రతాప రుద్రీయం.
3. విద్వాన్ విశ్వం.
4. వానమామలై వరదాచార్యులు
5. దాశరథి
6. పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి
7. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక
8. ధర్మవరం కృష్ణమాచార్యులు
9. డాక్టర్ కేశవరెడ్డి
10. ఇల్లిందల సరస్వతీదేవి.

## 21

### ప్రశ్నలు

1. కృత్యాద్యవస్థ అంటే ఏమిటి?
2. అగజకు అర్థం తెలిస్తే అగస్త్యుడికి అర్థం తెలుసుకోవచ్చు! చెప్పండి.
3. మహోదయం అనే జీవిత చరిత్రాత్మక సాహిత్య విమర్శ గ్రంథం ఎవరు రాశారు?
4. నెల్లూరు నుంచి అర్ధశతాబ్దిగా వెలువడుతున్న సామాజిక వారపత్రిక పేరేమిటి?
5. నిధి చాల సుఖమా. . . అనే కీర్తన ఎవరిది?
6. పోతులూరి వీరబ్రహ్మంగారి రచించిన తత్త్వాలి నేమంటారు?
7. ఈ సంవత్సరం కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి పొందిన తెలుగు రచయిత? ఏమి టా పుస్తకం?
8. 'పాపికొండలు' అనే నవల ఎవరు రచించారు?
9. ''బ్రహ్మ మొక్కటే పరబ్రహ్మ మొక్కటే'' అనే ప్రసిద్ధమైన కీర్తన ఎవరిది?
10. ఆదిభట్ల నారాయణదాసుగారి స్వీయచరిత్ర పేరు?

**సమాధానాలు వచ్చే సంచికలో**



## పంజరాలు వస్తున్నాయ్!

— ఎస్. ఆర్. గ్రోవర్

జరిగింది.

ఆమెకు డాక్టర్ కుమారి ఎబార్షన్ చేసింది. నీతో ప్రేమగా నటిస్తూ, రాత్రిపూట కామ కలాపాలు జరుపుతోంది. మెరిసే ఆ అందం, సౌందర్యం వెనుక ఎందరో ఖరీదైన మనుషు లున్నారు. అది పవిత్రమైనదిగా భావిస్తే, నీ కర్మ, దురదృష్టం....

లక్షణంగా గౌరవ కుటుంబంలోంచి వచ్చిన అమ్మాయిని పెళ్ళి చేసుకొని హాయిగా కాపురం చేసుకో!''

ఉత్తరాలు చదివాక దేవదాసు మనసు చెదిరి పోయింది. ఇది ఎంతవరకు నిజం అని అతను తెలుసుకో దలుచుకోలేదు.

రాజ్యలక్ష్మి సాయంత్రం ఇంటి కెడుతుంటే దేవదాసు ఆమె ననుసరించి తన కొచ్చిన ఉత్తరాలని రైల్వే ఇన్‌స్టిట్యూట్ దగ్గర ఆమెకు అందజేశాడు. మామూలుగా అతను వ్రాసిన ప్రేమ లేఖ అనుకొని, ఆమె వాటిని బ్యాగ్‌లో పెట్టుకొని ఇంటి కెళ్ళి పోయింది.

తల్లి ఎదురుగా చదివితే అనుమాన పడవచ్చు. ఎలా?

● ● ● ●

ఆ రాత్రి ఆలోచనలతో దేవదాసు నిద్ర పోలేదు. ఏమిటీ ఉత్తరాలు? ఎవరు వ్రాసి ఉంటారు? వాలాగే ఎవరైనా ఆమెకు ''మాజీ'' లున్నారేమో? అసలు ఆడదాన్ని తేలిగ్గా ఎవరు నమ్ముతున్నారు? కో—ఎడ్యుకేషన్... ఉద్యోగాలు... సినిమాలు... షికార్లు...పుస్తకాలు.., నాగరకత... అంతా ముసుగులో గుద్దులాటే!

ప్రేమా లేదు, గీమా లేదు—సౌందర్యం మత్తు నిజమైన ప్రేమ కలికాలంలో కలుషితమైంది. అంతా డబ్బు మహిమ...ఎవరి దారి వారే చూసుకొంటే మంచిది....

మర్నాడు ఆఫీసులో దేవదాసుకి రాజ్యలక్ష్మిని చూడ బుద్ధి కాలేదు. మాట్లాడ బుద్ధి కాలేదు... చాలా ముభావంగా, మౌనంగా ఉన్నాడు.

''నాకేం తెలియదు....ఎవరో కిట్టని వాళ్ళు రాసేరు....నేనే పాపం ఎరుగను...నన్ను నమ్మండి... మీతోడు... రాజ్యలక్ష్మి భోరున ఏడ్చింది దేవదాసు ఒంటరిగా తటస్థపడినప్పుడు.

''ఛీ...ఛీ... నంగనాచిలా ఏమీ తెలియని అబద్ధం కూడానా? లేకపోతే నీ కొచ్చే జీతంతో ఆ ఖరీదైన చీరలు...ఫేస్ పౌడర్లు, స్నోలు ఎలా వచ్చాయి?... నాకన్నా అమాయకుడు నీకు దొరకలేదా? నువ్వు సాగించే కామ కలాపాలకి నన్ను భర్తగా చేసుకో దలచావా? యూ...బిచ్...నీకు...నాకు...ఇంక ఏ సంబంధం లేదు...పో...'' ఆవేశాన్ని కక్కేడు దేవదాసు.

ఆ మాటలు ఆమె సహించలేకపోయింది.

తండ్రితో ఆ రోజు, రాజ్యలక్ష్మితో తన వివాహం గురించి పోట్లాడినందుకు బాధ పడ్డాడు దేవదాసు. ముందుగానే ఆమె గురించి తెలియజేసిన ఆకాశ రామన్నలకు మనసులోనే అభినందనలు తెల్పుకొన్నాడతను.

● ● ● ●

వారం రోజులు ఆఫీసుకు వెళ్ళేందుకు నానా అవస్థ పడ్డాడు దేవదాసు.

సెక్షన్‌లో రాజ్యలక్ష్మి వైపు చూడాలంటే అసహ్యం పుట్టింది. తల వంచుకొని తన పని చూసుకోసాగాడు అతను.

'దాన్ని చూడకుండా ఉండాలంటే ఈ ఆఫీసు నుంచే దూరం కావాలనుకొన్నాడు అతను.

ఈ మాత్రం ఉద్యోగం ఎం. ఏ. చదివినందుకు దొరక్కపోదు! రిజిగ్నేషను లెటరు రాసి పోస్టింగు క్లార్కు రామ్మూర్తికి ఇచ్చాడు. సాధ్యమైనంత త్వరలో తనకు ఇక్కడినుంచి విముక్తి కలిగించమని అర్థించేడు దేవదాసు.

అతన్ని వదులుకొంటున్నందుకు భీష్మనారి, ధర్మరాజు బాధ పడ్డారు. రాజీనామా వెనుక ఉన్న కథను వాళ్ళు సరిగ్గా అర్థంచేసుకోలేదనుకొన్నాడు దేవదాసు.

● ● ● ●

లంచ్ అవర్లో రాజ్యలక్ష్మి అతని కుర్చీ దగ్గరకు వెళ్ళింది. రెండు చేతులు జోడించింది.

దేవదాసు మౌనంగా ఉన్నాడు.

''మీరు కూడా నన్ను అనుమానిస్తున్నారా? నే నెటువంటి దానినో ఇన్నాళ్ళనుంచీ తెలుసుకోలేక పోయారా? దయచేసి ఆ ఉత్తరాలని నమ్మి మీ మనసు పాడుచేసుకొని, నాపై కక్ష సాధించకండి... నన్ను కాదన్నా ఫరవాలేదు...అనవసరంగా మీరు బాధపడటం నాకు ఇష్టంలేదు .

''బాగా చదువుకొన్నవారు...మీకు చెప్పదగిన దానిని కాదు...ఈ ఉత్తరాల ద్వారా నా జీవితాన్ని విష పూరితం చేయకండి... నా క్కాబోయే భర్తకు ఇవేమీ తెలియజేసి, నాకు దూరం చేయకండి...''

ఆమె గొంతు బొంగురుపోయింది. ఎక్కువగా ఏడుస్తుండటంవల్ల కళ్ళు ఎర్రబడి బరువుగా కనపడుతున్నాయి...

దేవదాసు ఆమె కేసి చూస్తూనే ఉన్నాడు. ఆమె చూపుల్లో నిర్మలత్వాన్ని అతను గమనించకపోలేదు. కాని పైకి మాత్రం 'అనుమానం గానే ఉన్నట్లు కనబడసాగాడు.

దేవదాసు ఉద్యోగానికి రాజీనామా చేస్తే అతని తండ్రి అచ్యుతరామయ్య బాధ పడలేదు...

దేవదాసు రాజ్యలక్ష్మి కొంగు విడిచినందుకు లోలోపల సంతోషించాడు కూడా.

రాజ్యలక్ష్మికి చెడ్డ పేరు తెచ్చినందుకు కాస్త బాధ కలిగింది అచ్యుతరామయ్యకు. కాని కొడుకును ఆమె నుంచి కాపాడుకొన్నందుకు కలిగిన ఆనందం ఆ బాధను తరిమివేసింది. ★